అయోధ్య రాముడి అక్షింతల వితరణ

రాముడి అక్షింతలను ఇంటింటికి వితరణ చేస్తున్న భక్తులు

కాప్రా, జనవరి 4: అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కుషాయిగూడ ఆధ్వర్యంలో అయోధ్యరాముడి అక్షింతలను, కుషాయిగూడ సాయిమిత్ర టవర్స్‌లో శ్రీరామస్పర్శ అక్షింతలను గురువారం వినాయక ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు అక్షింతలతో ఊరేగింపు నిర్వహించి ఇంటింటికీ వితరణ చేశారు.

విజయవినాయకుడి సన్నిధిలో అనఘాష్టమి పూజలు

విజయవినాయక ఆలయంలో వైభవంగా అనఘాష్టమి పూజలు

నేరేడ్‌మెట్, జనవరి4: గౌతంనగర్ డివిజన్ విజయవినాయక ఆలయంలో గురువారం అనఘాష్టమి పూజలు వైభవంగా జరిగాయి. సుమారు 108 దంపతులచే సామూహిక అనఘాష్టమి వ్రతాలు నిర్వహించామని దేవాలయ ప్రధాన అర్చకులు, కార్యనిర్వాహణాధికారి వెంకన్న తెలిపారు.

ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

మల్కాజిగిరి, జనవరి 4: మౌలాలి డివిజన్ గాంధీనగర్‌లో సాయికిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం అయ్యప్ప మహా పడిపూజలో నిర్వహించారు. ఈ పూజలో ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

లూయిస్ బ్రెయిలీ చిరస్మరణీయుడు

మల్కాజిగిరి: అంధుల కోసం లిపిని కనిపెట్టిన లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తా గాంధీ పార్కులో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వినయ్ దివ్యాంగులతో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

గ్రేటర్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలి

మల్కాజిగిరి, జనవరి 4: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. గురువారం కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ కార్పొరేటర్ శ్రవన్ మేయర్ విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహేందర్, శ్రీవాణి పాల్గొన్నారు.

కాప్రా సర్కిల్‌లో అభయహస్తం దరఖాస్తులు 51,851

కాప్రా, జనవరి 4: కాప్రాసర్కిల్‌లో గురువారం నాటికి అభయహస్తం కింద మొత్తం 51,851 దరఖాస్తులు వచ్చాయి. డివిజన్లవారీగా ఇప్పటి వరకు అందిన దరఖాస్తుల వివరాలిలా ఉన్నాయి. కాప్రాడివిజన్‌లో- 6241, ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో-5071, చర్లపల్లి డివిజన్‌లో- 12392, మీర్‌పేట్ హెచ్‌బికాలనీ డివిజన్‌లో -8905,మల్లాపూర్ డివిజన్‌లో- 11092,నాచారం డివిజన్‌లో -8150 అభయహస్తం దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు. ఇవేకాకుండా ఇతర పథకాలకు సంబంధించిన దరఖాస్తులు మొత్తం 14,507 అందినట్టు వివరించారు.

సీతారాముల కల్యాణోత్సవానికి ఆహ్వానం

ఉప్పల్: డీపీఎస్, పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మల్కా కొమురయ్య ఆధ్వర్యంలో డీపీఎస్ క్యాంపస్‌లో ఈనెల 6న నిర్వహించే నిర్వహించే సీతారాముల కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలని కోరుతూ గురువారం కేంద్రమంత్రులు ప్రహ్లాద్‌జోషి, కిషన్‌రెడ్డి, ఎంపీ లక్ష్మణ్‌ను గురువారం మల్కా కొమురయ్య, యశస్వీ కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి ఆధ్వర్యంలో మహోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సమన్వయంతో పనిచేయండి..

- సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
- వార్డు కార్యాలయంలో సమావేశ మందిరం ప్రారంభం
- హాజరైన మేయర్ విజయలక్ష్మి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

చిలుకానగర్ డివిజన్ వార్డు కార్యాలయ సమావేశ మందిరాన్ని ప్రారంభిస్తున్న మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్

ఉప్పల్, జనవరి 4: సమన్వయంతో పనిచేస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి సూచించారు. ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో అదనపు అంతస్తు సమావేశ మందిరం కార్యాలయాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమానికిమేయర్ గద్వాల విజయలక్ష్మి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనులు చేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, పనులు పూర్తిచేయాలన్నారు. అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులతో కలిసి పని చేస్తామన్నారు. పనుల్లో జాప్యం లేకుండా ప్రజలకు సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో నేతలు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, కార్పొరేటర్లు ప్రభుదాస్, దేవేందర్‌రెడ్డి, సాయిజెన్ శేఖర్, జ్యోత్స్నానాగేశ్వర్‌రావు, అంజయ్య, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, ఈఈ నాగేందర్, ప్రవీణ్, నాగేశ్వర్‌రావు, డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్‌రావు, కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్, నరేశ్, వీబీ.నర్సింహ పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

చిలుకానగర్ డివిజన్‌లోని ధర్మపురికాలనీ షిర్డీ సాయిబాబా ఆలయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీతా ప్రవీన్ చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయంలో హరతి పూజలో పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు మధుకర్‌రెడ్డి, వేణుగోపాల్, మాణిక్ ప్రభు, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి సన్నిధిలో దీపోత్సవం

ఆలయంలో ప్రత్యేక అలంకరణలో ఆర్టిస్ట్ శైలజ వేసిన విష్ణుమూర్తి గోదాదేవి చిత్రం

నేరేడ్‌మెట్, జనవరి 4 : ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం వేకువజామునే శ్రీవారికి ప్రాతఃకాల ఆరాధన ఇత్యాది పూజా కార్యక్రమాలను ప్రధానార్చకులు ముడుంబై వెంకటరమణా చార్యులు అర్చకులు తులసి వెంకటరమణాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏబి. రవీంద్ర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా 19వ పాశురం సందర్భంగా 2300 దీపాలతో దీపోత్సవం చేశారు. ఆనంద్‌బాగ్‌కు చెందిన ఉపాధ్యాయురాలు ఆర్టిస్ట్ శైలజ విష్ణుమూర్తి గోదాదేవి రంగవల్లి చిత్రాన్ని వేశారు. కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ సుధాకర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన రోడ్లకు మరమ్మతులు:ఎమ్మెల్యే

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి, జనవరి 4: యుద్ధప్రాతిపదికన రోడ్లకు మరమ్మతులు చేపడతామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం బోయిన్‌పల్లి క్యాంప్ కార్యాలయంలో మల్కాజిగిరి సర్కిల్ ఓల్డ్ సఫిల్‌గూడ సుధానగర్, ద్వారకామయికాలనీ నుంచి రాక్ చర్చి రోడ్లు గుంతలు పడ్డాయని, వెంటనే మరమ్మతులు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ గుంతలు పడిన రోడ్లతో వాహనదారులతో పాటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామన్నారు. ఓల్డ్ సఫిల్‌గూడ బస్ స్టాపు, సుధానగర్, ద్వారకామయి కాలనీ రాక్ చర్చి రోడ్డులో గతంలో డ్రైనేజీ వేయడంతో రోడ్లు గుంతలు పడ్డాయని, వెంటనే రోడ్లకు మరమ్మతులు చేపడాతామన్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని అన్ని మెయిన్ రోడ్లతో పాటు అంతర్గత రోడ్లను సర్వే చేయిస్తామన్నారు. కొత్తగా సీసీ రోడ్లు వేస్తామని అన్నారు. కార్యక్రమంలో సుధానగర్ కాలనీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, కోశాధికారి ఎస్.బాబు, ద్వారకామయి కాలనీ అధ్యక్షుడు సుబ్బయ్య, వెంకటేశ్వరరావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తా..

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఉప్పల్ మైనార్టీ నాయకుడు బద్రుద్దీన్ ఆధ్వర్యంలో సన్మానిస్తున్న నియోజకవర్గ ముస్లిం మైనార్టీలు

కాప్రా, జనవరి 4: ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని తప్పక నెరవేరుస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్‌లోని స్వాగత్ కన్వెన్షన్‌హాలులో ఉప్పల్ నియోజకవర్గం ముస్లిం మైనార్టీలు ఉప్పల్ బీఆర్ఎస్ మైనార్టీ విభాగం అధ్యక్షులుఎం.కే.బద్రుద్దీన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమం, అభివృద్ధికోసం ప్రత్యేకంగా మైనార్టీ వింగ్ ఏర్పాటు చేస్తానన్నారు.ఎన్నికల్లో తనకోసం కష్టపడిన మసీదు కమిటీ, దర్గా కమిటీల పెద్దలకు, అసోసియేషన్లు, యూత్‌కు, మహిళలకు తాను రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని ముస్లిం పెద్దలు, మసీదు కమిటీ, దర్గా కమిటీపెద్దలు, యూత్ ప్రతినిధులు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి

చర్లపల్లి: ఉప్పల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్‌రావునగర్‌లో ఈసీఐఎల్ ఎప్లాయీస్ కోఆపరేటివ్ హౌసింగ్ కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో డాక్టర్ ఏఎస్‌రావు చిత్రపటానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయనను సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎస్‌రావునగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు రామారావు, పావనీమణిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, సోసైటీ అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్వర్‌రావు, రామమూర్తి, ఉపాధ్యాక్షుడు సంగ య్య, డైరక్టర్లు కృష్ణమూర్తి, సోమయ్యచారి, విజయ్‌కుమార్, రాంచందర్ లతో పాటు కాలనీవాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలు సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరిస్తాం..

ఉప్పల్: ఆశవర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు, సన్మాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆశవ ర్కర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారా నికి చర్యలు చేపడతామన్నారు. ప్రజల కోసం పనిచేస్తూ, ప్రజాదరణ పొందాలన్నారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డా.సౌందర్యలత, సూపర్‌వైజర్ బోగ ప్రకాశ్, గొంగడయ్య, కరుణాదేవి, యాదమ్మ, ఏఎన్ఎం, ఆశకార్యకర్తలు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.